# సాహసమే జీవితం

రచన:
పంచిగోళ్ళ సుధ

"ఓసేవ్... అపర్ణా! భోజనానికి రా.. నా కడుపు మాడిపోతున్నాది, త్వరగా రా! ఇద్దర్కీ వడ్డిస్తాను!" అంది నాగులమ్మ.

"నాకేం వద్దు, అంతా నువ్వే తిను... ఆకలి మంట చల్లారుతుంది!" అంది కోపంగా అపర్ణ.

"అవునులే. అంతా నేనే తింటాను, తల్లీ, తండ్రీ లేనిదానవని గారం చేస్తే ఇలా తయారయావు! నీ చిన్నప్పటినుండీ అంతా నేనే తినేసి ఉంటే, ఈ రోజు నువ్వు ఇంత ఎదిగే దానివా? నా కిన్ని పాఠాలు చెప్పే దానివా?" రోషంగా అంటూ ముక్కు చీదేసింది నాగులమ్మ.

"ఇప్పుడు నేనేం కానిపని చేసానని ఇంత రాద్ధాంతం? ఇంకా చదువుకుంటా నన్నాను, అంతేనా?" తేలిగ్గా అంది అపర్ణ.

"అదిగో... ఆ మొండి తనమే వద్దంటున్నాను. చిన్నప్పటినుండీ ఏ రోజు నా మాట విన్నావు? మా అమ్మకి గుర్తుగా నువ్వు పుట్టావని మురిసిపోతూ, మా అమ్మ పేరు నీకు పెట్టి, 'అప్పాయమ్మా' అని ముద్దుగా పిలుచుకుంటుంటే చీదరించుకునే దానివి. అదేం పేరు, పాత చింతకాయ పచ్చడి. ఓల్డు గిల్డు అంటూ అందమయిన అప్పాయమ్మ పేరుని కాస్తా అపర్ణగా మార్చేసుకున్నావు. పోనీలే అని సరిపెట్టుకున్నాను" అంటూ ఆగింది,

"ఇప్పు డవన్నీ ఎందుకు?" విసుగ్గా అంది అపర్ణ.

"ఎందుకంటే....నువ్వు చేసిన మంచి పనులు నెమరు వేసుకుంటున్నాను. ఆ రోజు నీ వయసు బయలు పడుతుంటే....లంగా, ఓణీ కొని తెచ్చాను. ముచ్చట పడి తెచ్చానని తీసుకున్నావా? ఊహూ.... లేదే. పంజాబీ డ్రస్‌లు, లంబాడోళ్ళ డ్రస్‌లూ అంటూ కొని తెచ్చుకున్నావు, ముఖానికి చారెడు పసుపు రాసుకుని నుదుటన రూపాయి కాసంత కుంకుమ దిద్దుకోమ్మా....స్వర్గంలో వున్న మీ అమ్మ సంతోషిస్తుంది అంటే విన్నావా? స్నోలు, పౌడర్లు, లిపిటిక్‌లు అంటూ తగలేసావు. ఇప్పుడు ఈ చదువులు చాలమ్మా అంటే వినకుండా పెద్ద చదువులు చదివి ఉద్ధరిస్తానంటున్నావు" మరి మాట్లాడలేక పోయింది నాగులమ్మ.

"నానమ్మా! నన్నర్థం చేసుకో! ఎందుకు ఇంకా చదవా లనుకుంటున్నానో నీకు తెలియదా నానమ్మా? మన బ్రతుకులు గురించి అప్పుడే మర్చిపోయావా? మగతోడు లేని మనల్ని ఈ మనుషులు ఏం ఆదరించారు? నువ్వు పస్తులుంటూ ఆ ఇంటా-ఈ ఇంటా చాకిరీ చేస్తూ నీ రక్తం ధారబోసి నన్నింతదాని చేసావు. నీ ఋణం తీర్చుకోవాలంటే....నిన్ను సుఖపెట్టాలంటే మనం అందరిలా ఆనందంగా బ్రతకాలంటే నా కాళ్ళమీద నేను నిలబడగలగాలి. అంటే చదువుకోవాలి. నువ్వు కోరుకున్నట్టు పాతకాలపు సీతలాగో, సావిత్రిలాగో ఉండకుండ, నేడు ఈ సమాజం మెచ్చేట్టు - నచ్చేట్టు బ్రతకడం నేర్చుకునేందుకే పేరు మార్చుకున్నాను! వేషం వేసుకుంటున్నాను. ఇప్పుడు చెప్పు నానమ్మా! నే నిలా సాహసించడం తప్పంటావా? తడి కళ్ళతో చూచింది అపర్ణ.

"నా తల్లే నీ మనసు తెలియక నే నిన్ని మాటలన్నాను. ఏం లేదమ్మా, నా భయం నాది. ఒంటరి ఆడదాన్ని ఈ సమాజం బ్రతక నివ్వదు. ఇప్పుడు నువ్వు పొరుగూరు వెళ్ళి చదివితే అంతా తలో రకంగా ఆడిపోసుకుంటారు. ఆ తర్వాత నీకు పెళ్ళవడం ఎంత కష్టమో ఆలోచించు!"

"నీకేం భయంలేదు నానమ్మా! నేను కరాటే నేర్చుకున్నది, నన్ను నేను రక్షించుకో గలగడం కోసమే, ఇక పెళ్ళంటావా? నన్ను ప్రేమించే మనిషి దొరకక పోడు. నువ్వేం అడ్డు చెప్పకు నానమ్మా! నా భావాలకు ఆదర్శాలకు ప్రాణం పొయ్యి. మగయినా, ఆడయినా సాహసమే ఊపిరి. ఆయుధం అని నమ్మినవాడు సాధించలేనిది ఏదీ లేదని నమ్మిన నాకు నీ ఆశీర్వాదం అందించు" అంది బ్రతిమాలుతున్నట్లుగా అపర్ణ.

"సరేనమ్మా....నీ యిష్టం!" అంది ఏదీ నిర్ణయించుకోలేని పరిస్థితిలో నాగులమ్మ.

సంతోషంతో నాగులమ్మను రెండు చేతుల మీదుగా యెత్తి గిరగిరా తిప్పింది అపర్ణ.

"ఓసి నీ దుంపతెగ! కిందకి దించవే అమ్మాయ్! కళ్ళు తిరిగి పోతున్నాయ్!" అరిచింది నాగులమ్మ.

* * *

అపర్ణ కాలేజీలో జాయిన్ అయ్యింది. మొదటిసారిగా క్లాస్‌లో అడుగు పెట్టింది. క్లాస్ మొత్తం కళ్ళన్నీ అపర్ణనే గుచ్చి చూస్తున్నాయి. ధైర్యంగా వెళ్ళి సీట్లో కూర్చుంది అపర్ణ.

"ఒరేయ్ కొత్త పిట్టరోయ్! పిట పిట లాడుతున్నాది!" ఎవరో కామెంట్ చేస్తున్నారు. ఆ మాటలు అపర్ణ చెవులకు తాకినా....ఏమీ ఎరుగనట్లే ఊరుకుంది.

లేడీస్ కొంతమంది అపర్ణను ఏవో ప్రశ్నించారు, అన్నిటికీ ఓపిగ్గా సమాధానం చెప్పింది.

అపర్ణ ప్రక్కన కూర్చుంన్న అమ్మాయి మాత్రం ఉలకకుండా బుద్ధిగా కూర్చుంది. కొంతసేపయిన తర్వాత అపర్ణే ఆ అమ్మాయిని పలుకరించింది.

"మీ పేరు!" అంది ఆ అమ్మాయి వైపు చూస్తూ అపర్ణ.

"సీత" అంది నెమ్మదిగా.

"పాతకాలపు మనిషి, పేరుకు తగ్గట్టే ఉంది!" అనుకుంది మనసులోనే అపర్ణ.

"అందరూ నన్ను అన్నీ అడిగారు. మరి మీరేం అడగలేదేం!" అంది నవ్వుతూ అపర్ణ.

"నేనూ మీలాగే కొత్తగా జాయిన్ అయ్యాను. నిన్న వాళ్ళంతా నన్ను ఆటపట్టించారు. బాయస్ మంచివారు కాదు. మీరు జాగ్రత్త." అంది ముందు జాగ్రత్త చెపుతూ.

"మనం ధైర్యంగా ఉంటే ఎవడూ ఏమీ చెయ్యలేడు మనం ఎవరికీ భయపడ నవసరంలేదు! మనం భయపడే కొద్దీ ఇంకా భయపెడతారు. చూస్తుండు వాళ్ళని నేనో ఆట ఆడించేస్తాను!" చాలెంజ్ చేస్తూ అంది అపర్ణ!

అంతలో క్లాస్‌లోకి టీచర్ రావడంతో నిశ్శబ్దం ఏర్పడింది.

మేడమ్ శశికళ తెలుగు పాఠం చెబుతున్నాది. పాఠం వినే స్టూడంట్స్ చాలా తక్కువ అనే చెప్పొచ్చు. లేడీస్ కొంతమంది మేడమ్ కట్టుకున్న చీరవైపు, అలంకరణ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. బాయస్ ఆమె కనిపించీ కనిపించని అందాల వైపు పరీక్షగా చూస్తున్నారు. స్టూడెంట్స్‌కి మేడమ్‌కి మధ్య పదిహేను సంవత్సరాల పైనే తేడా ఉన్నా, వయసులో నిమిత్తం ఏంటి? ఆడా? మగా? అన్నదే మనకు కావాలి అన్నట్లు ఆకలిగా చూస్తున్నారు కొంతమంది బాయిస్. గురువంటే దైవంతో సమానం అన్నమాట మర్చిపోయి వెకిల చేష్టలతో కొంతమంది విద్యార్థులు హద్దులు మీరి ప్రవర్తిస్తున్నారు.

అదంతా ఎన్నో ఏళ్ళుగా అలవాటు పడినవే. తేలిగ్గా మర్చిపోయి, కాలం గడుపుతున్న ఇలాంటి మేడమ్స్ ఇంకా ఎంతమందున్నారో? అపర్ణ ఆలోచన లివి,

ఎల్లప్పుడూ........
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

కాలేజీ బెల్ మ్రోగడంతో స్టూడెంట్సంతా బయటకు వచ్చేస్తున్నారు.

గుమ్మం దాటబోతున్న అపర్ణకు కాలు అడ్డుపెట్టాడు ఒకడు! గబుక్కున ముందుకు పడబోయి ఆపుకుంది, ఎర్రని కళ్ళతో అతని వైపు చుర చురా చూచింది.

అతను మీసం దువ్వుతూ కనుబొమలు నిర్లక్ష్యంగా ఎగరేస్తూ, వెకిలిగా నవ్వుతున్నాడు.

రోషంతో అపర్ణ శరీరం ఊగిపోయింది. కళ్ళలో ప్రతీకార జ్వాల రగులుకుంది. బలాన్నంతా ఆరచేతిలోకి తెచ్చుకుని "రాస్కెల్" అంటూ అతని దవడమీద ఒక్కటిచ్చింది. అనుకోని ఆ సంఘటనకు చకితుడై నిలబడి

## ప్రపంచమ్

ఇథియోపియాలో ఆకలిచావులు,
శ్రీలంకలో ఊచకోతలు,
ఇరాన్, ఇరాక్‌లలో బాంబుల వర్షమ్,
అమెరికాలో నక్షత్ర యుద్ధమ్,
ఆఫ్రికాలో జాతి వైషమ్యమ్,
ఫిలిఫ్ఫైన్స్‌లో రాజకీయ గందరగోళమ్,
బంగ్లాలో అరాచకమ్,
పాకిస్తాన్ బూటక శాంతి ప్రచారమ్,
భారత్ పంజాబ్‌లో మరణమృదంగమ్,
ఇదండీ యీ ఆధునిక ప్రపంచమ్.

— వీరభద్రరావ్.

GIRI

IS:4964-80 ISI FINE

**ISI మార్కు గల గిరివారి అత్యుత్తమమైన తయారింపులు.**

* గిరి ఫస్ట్‌క్వాలిటి * గిరిటెక్స్ * గిరి కూల్ టెక్స్ బనియన్లు

మరియు * డ్రమ్స్ & * బ్రిఫ్స్. వీటిని ఎల్లప్పుడూ వాడి ఆనందము పొందండి.

— : వి వ ర ము ల కు : —

**GIRI TEX** Phone: 21795

**81-B, RAMAIAH COLONY - TIRUPUR - 638 602.**

పోయాడు, ఎప్పుడూ జరగని ఆ ఘన సన్మానానికి ఇంకా ఈ లోకంలోకి రాలేకపోయాడు.

అపర్ణ పెద్ద పెద్ద అడుగులతో ముందుకు నడిచింది. రోడ్డుమీద జనసంచారం అంతగా లేదు. అపర్ణ నడుస్తూంటే ఎక్కడ్నుంచో ఒక స్త్రీ ఆర్తనాదం వినిపించింది. అపర్ణలో కంగారు, ఆతృత బయలుదేరాయి. అటూ ఇటూ చూస్తూ పరుగు తీసింది. ఎక్కడా ఎవరూ కనిపించక పోగా ఆమెలో ఆతృత అధికమయింది.

ఎదురుగా కనిపిస్తున్న దట్టమయిన పొదలచాటుకు పరుగెత్తింది. అక్కడ జరుగుతున్న దారుణానికి ఒక్క క్షణం శిలలా బిగుసుకుపోయింది సీత. సీతని నలుగురు కలిసి అనుభవించడానికి ప్రయత్నిస్తున్నారు. మరుక్షణమే తన కర్తవ్యం గుర్తుకు వచ్చి వాళ్ళమీదకి ఉరికింది.

అప్పటికే సీత ఒంటిమీద నూలుపోగు లేదు. శరీరమంతా గీతలు, రక్తపు చారలు స్పష్టంగా ఉన్నాయి. అప్పుడే వికసించిన వయసు పొంగులు సిగ్గుతో కుంచించుకుపోతున్నాయి. ఆమె దుస్థితికి అపర్ణ మనసు కరిగిపోయింది; ఆమె తన శీలాన్ని కాపాడుకోవడం కోసం పడిన యాతన ఆమె పీక్కుపోయిన కళ్ళలో స్పష్టంగా కనిపించసాగింది. ఆవేశంతో ఆమె బరువైన గుండెలు పైకి ఎగసి పడుతున్నాయి.

"ఒరేయ్ ...కామాంధుల్లారా ! రండిరా .... దానిమీద ఇప్పుడు చెయ్యి వెయ్యండిరా. ఎవడ్రా మీలో మగాడు ? ఒక ఆడదాన్ని నలుగురు కలిసి చాటుగా అనుభవించే ఆడంగి వెధవల్లారా ?" అంటూ ఆడపులిలా ఆ నలుగురితో కలబడింది. ఆ నలుగురూ ఎవరో కాదు. తన క్లాస్‌మేట్స్. ఆమె కరాటె దెబ్బలతో ... వెనక్కి చూడకుండా పారిపోయారు ఆ నలుగురూ !

ఆ చీడపురుగుల చేతుల్లో చిరిగి చింకిరయిన చీరను సీతమీద కప్పింది అపర్ణ. తన భుజాన ఉన్న కండువా తీసి ఆమె భుజాలు కప్పింది. నెమ్మదిగా లేవదీసి, అక్కున చేర్చుకుని ధైర్యం చెప్పింది. అడ్రస్ తెలుసుకుని సీతను ఆమె ఇంటికి చేర్చింది.

* * *

కాలీ సమయంలో పదిమంది పిల్లలకు కరాటే నేర్పుతూ, ట్యూషన్లు చెప్పుకుంటూ తన చదువుకు అయ్యే ఖర్చును తనే సంపాదించుకోసాగింది అపర్ణ. నాగులమ్మకు నాలుగిళ్ళలో ఆ పనీ ఈ పనీ చేసుకుని పొట్టపోషించుకోవడం ఎప్పటినుండో అలవాటయి పోయింది.

అపర్ణకు రాత్రంతా నిద్ర పట్టలేదు. "సీత అమాయకురాలు. పాపం ఎలా ఉందో.... ? అమాయకంగా ఉంటే ఆడిస్తుంది నేటి సమాజం. సాహసంతో సవాల్ చేస్తే తోక ముడుచుకుంటుంది. త్వరగా తయారయి సీత ఇంటికి వెళ్ళాలి !" అనుకుంది అపర్ణ.

(సశేషం)

**Edited and Published by A.N. Raghavachar, No. 10, Murugesa Mudali St, Madras-600 079.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.**